క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం



మరికల్: మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న గజ్జలమ్మ ఆలయం కోసం బుధవారం దాతలు రూ.1,12,116 విరాళంగా అందజేశారు. గోరుట్ల వెంకటేశ్వర్లు రూ.10,116, గొల్ల కృష్ణయ్య రూ. 51వేలు, కుర్వ రఘు రూ. 51వేలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో నారాయణ, కొండప్ప, కృష్ణయ్య, నర్సింహులు, కుర్మన్న, రాయుడు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



దామరగిద్ద: మండలంలోని ఎల్సన్‌పల్లి గ్రామానికి చెందిన గురు హన్మంతు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా బుధవారం గ్రామానికి చెందిన ఆయన స్నేహితులు తమ వంతుగా బాధిత కుటుంబానికి రూ.15వేలు ఆర్థిక సాయంగా అందించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీసీ జాగృతి సేనా అధ్యక్షుడు గణేష్, బస్వరాజ్, కాశప్ప, రవి, సుదర్శన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభం



మరికల్: మండలంలోని పెద్దచింతకుంట ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభించారు. ఈ మేరకు.. గ్రామంలోని చిన్నారి విద్యార్థులకు హనుమాన్ చాలీసా చదివితే దాని వల్ల వచ్చే జ్ఞానాన్ని విద్యార్థులకు వివరించారు. ఇప్పటినుంచి ప్రతి మంగళవారం రాత్రి హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని దేవేందర్‌గౌడ్ తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన



ఊట్కూరు: మండలంలోని ఉపాధిహామీ పథకంలో నర్సరీ పనులను బుధవారం ఎంపీడీఓ ధనుంజయ్‌గౌడ్ పరిశీలించారు. అధికారుల సూచనల మేరకు కూలీలు బ్యాగులలో మట్టిని నింపాలని అన్నారు. ఎర్రమట్టి, ఎరువులు, సమపాలలో కలిపి బ్యాగులలో నింపాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ సత్యప్రకాష్, కార్యదర్శి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలి



కోస్గి రూరల్: గ్రామ పంచాయతీ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని తెలంగాణ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోలెపల్లిలో కార్మికులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జీతాలు అందక చాలా ఇబ్బందులు ఎదొర్కుంటున్నారని, శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదన్నారు. ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఇందిర పార్క్ వద్ద జరిగే గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చెన్నయ్య, వెంకటయ్య, నర్సింహులు, శ్రీను, చిన్న, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు చూపాలి'

అమరచింత: దుంపాయికుంటలో రెండేళ్లుగా గుడిసెలు నిర్మించుకుని పోరాటం చేస్తున్నా.. వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బాల్యానాయక్, మండల కార్యదర్శి జీఎస్ గోపి అన్నారు. పట్టణంలోని దుంపాయికుంటలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న వారిని బుధవారం సీపీఎం నాయకులు కలిసి వారి పోరాటానికి మద్దతు తెలిపారు.



మద్దూరులో కబడ్డీ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



కృష్ణాలో ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ చంద్రకళ, కోచ్ గోపాలం

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

దామరగిద్ద: మండలంలోని క్యాతన్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ మండల స్థాయి క్రికెట్ పోటీలను బుధవారం జెడ్పీ డిప్యూటీ సీఈఓ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రీడాకారులతో కలిసి వాలీబాల్ క్రీడను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయరాములు, ఎంపీడీఓ సాయిలక్ష్మి, సమక్షంలో క్రీడాకారులతో కలిసి క్రీడలను ప్రారంభించారు. సీఎం కప్‌లో నిర్వహించే క్రీడల్లో ప్రతి విద్యార్థి చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఈటీలు, ఉపాధ్యాయులు క్రీడాకారులు, మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.



దామరగిద్దలో పోటీలను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఈఓ జ్యోతి తదితరులు

జీవిత పాఠాలుగా మలుచుకోవాలి

గెలుపు ఓటములు జీవిత పాఠాలుగా మలుచుకోవాలని బహుమతుల ప్రధాత మాజీ ఎంపీటీసీ కన్కి రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని క్యాతన్‌పల్లిలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు.. కార్యక్రమంలో క్రీడాకారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దూరు: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ మహేష్‌గౌడ్, ఎంపీడీఓ నర్సింహారెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ మండల స్థాయి క్రీడాపోటీలను నిర్వహించారు. ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను మండల స్థాయి అధికారులతో కలిసి వీరు ప్రారంభించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సీఎం కప్‌ను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడాపోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలకిష్టప్ప, హెచ్‌ఎం సవిత, పీఈటీలు బసంత్‌రెడ్డి, స్వప్న, ఉపాధ్యాయులు రఘు, వసంత్, నాగేందర్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

కృష్ణా: జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడలకు సంగెంబండ గురుకుల పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చంద్రకళ, కోచ్ గోపాలం తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. మినీ స్టేడియంలో నిర్వహించిన వివిధ క్రీడల్లో జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు.

మండల స్థాయి సీఎం కప్ పోటీలు

కోస్గి రూరల్: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న మండల స్థాయి సీఎం కప్ పోటీలను గుండుమాల్, కోస్గి పట్టణ కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.12న గుండుమాల్‌లో మండల స్థాయి వాలీబాల్ పోటీలు, 13న కోస్గి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు.

భగవద్గీత పఠనాన్ని అలవర్చుకోవాలి



భగవద్గీత పుస్తకాన్ని అందిస్తున్న మహిపాల్ రెడ్డి



నర్వలో గీతను ఆలపిస్తున్న చిన్నారులు

నారాయణపేట రూరల్: ప్రతి ఒక్కరూ భగవద్గీత పఠనాన్ని అలవర్చుకోవాలని యోగి అచ్యుత ఆశ్రమ సాధకుడు, భగవద్గీత ప్రచారకులు గోవర్ధన్ శారి అన్నారు. బుధవారం సద్గురు అవధూత నర్సింహాస్వామివారి మఠంలో ఎస్పీ బాలు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో గీత జయంతిని వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భగవద్గీత ప్రాముఖ్యతను వివరించారు. ఎస్పీ బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, రామకృష్ణ కల్యాణి, బాల్ చందర్, సంగ నర్సింహులు, కిరణ్ లాండ్గే, నాగరాజు, అర్చకులు రామకృష్ణ పాల్గొన్నారు.

కోటకొండలో..

మండలంలోని కోటకొండలో ఓ ప్రైవేట్ పాఠశాలలో గీతా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ముఖ్యవక్తగా విచ్చేసిన రవీంద్రనాథ్ సరస్వతీ చిత్రపటానికి పూజలు చేసి భగవద్గీత విశిష్టతను తెలియజేశారు. ఆయా కార్యక్రమంలో దూస సీతారాములు, హెచ్‌ఎం దత్తు చౌదరి, సాక రవి, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

గీత మానవాళికి మార్గదర్శనం

నర్వ: భగవద్గీత సమస్త మానవాళికి మార్గదర్శనమని గీత ప్రచారకులు నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో గీత జయంతిని నిర్వహించారు. శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు.. పాఠశాల విద్యార్థులు భగవద్గీతలోని అత్యంత ముఖ్యమైన శ్లోకాలను ఆలపించారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గీత జయంతి కంఠస్థ పోటీలు

మక్తల్: గీత జయంతిని పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. పట్టణంలోని సత్యసాయి మందిరంలో నిర్వహించిన ఈ పోటీల్లో జూనియర్ కళాశాల విద్యార్థి బండారు హరికుమార్‌ను సన్మానించారు. ఈ పోటీల్లో విజేతలైన వివిధ పాఠశాల విద్యార్థులను సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బీమ్‌రెడ్డి, బీమేష్, రాహుల్, భాస్కర్‌రెడ్డి, కురుమయ్య, మూర్తి, రామంజనేయులు, అక్షయ్, నాగరాజు, నందీష్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలను సన్మానిస్తున్న సభ్యులు

14న హనుమాన్ చాలీసా పారాయణం

నారాయణపేట రూరల్: విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ దివస్ సందర్భంగా ఈ నెల 14న సాయంత్రం 6:30 గంటలకు చౌక్ బజార్ శ్రీ బసవేశ్వరస్వామి ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హిందు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మీడియాపై దాడులు సరికాదు



మక్తల్‌లో ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

నారాయణపేట రూరల్ : సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతున్న మీడియాపై దాడులకు పాల్పడితే సహించేది లేదని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు కే. నారాయణరెడ్డి స్పష్టం చేశారు. సినీనటుడు మంచు మోహన్ బాబు మీడియాపై దాడిచేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తూ మోటార్ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం పోలీస్ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌కు వినతిపత్రం అందించారు. రఘు, శ్రీనివాస్, సంజీవ ప్రకాష్, రాజేష్ కుమార్, సురేష్, రమేష్, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి..

మద్దూరు: వార్తా సేకరణకు వెళ్లిన జర్నలిస్టుపై దాడి చేసిన సినీనటుడు మోహన్‌బాబుపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మండల జర్నలిస్టులు బుధవారం తహసీల్దార్ మహేష్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. షబ్బీర్, విజయ్, నారాయణరెడ్డి, అంజయ్య, కంరోద్దీన్, పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



మద్దూర్‌లో..

మాగనూర్: సమాజ శ్రేయస్సు కోసం ప్రతి నిత్యం పరితపించే జర్నలిస్టులపై మోహన్ బాబు మీడియాపై దాడిచేసిన ఘటనను ఖండిస్తున్నామని మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మక్తల్: జర్నలిస్టులపై దాడి చేసి, దుర్భాషలాడిన నటుడు మోహన్‌బాబుని వెంటనే అరెస్టు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ మేరకు.. పట్టణంలోని స్థానిక చౌరస్తాలో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి నిరసనలు తెలిపారు. అనంతరం ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతప్రసాద్, శివశంకర్, అంజన్‌ప్రసాద్, సురేందర్, పాల్గొన్నారు.

నేడు పేటలో సీసీ కెమెరాల ప్రారంభం

నారాయణపేట: భీష్మ రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం మధ్యాహ్నం 12:గంటలకు పేట పీఎస్ వద్ద నిర్వహించనున్నట్లు భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో పాటు డీఎస్పీ ఎన్. లింగయ్య, పేట సీఐ బి.శివశంకర్, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు హాజరవుతున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన



కృష్ణా: మక్తల్ పట్టణంలోని మహిళసమాఖ్య భవనంలో బుధవారం ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీడీపీఓ సరోజ మాట్లాడుతూ.. ఆడపిల్లలపై వివక్ష చూపొద్దని, అందరిని సమానంగా చూడాలని, బాల్యవివాహాలను అరికట్టాలని కోరారు. అలాగే పోస్టాఫీస్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు సీసీ శ్రీదేవి, కో-ఆర్డినేటర్‌లు శాంతప్ప, నర్సింహులు, నారాయణ, నీలమ్మ, సావిత్రి, అనుసూయ, జయమ్మ పాల్గొన్నారు.

ఆలయ అర్చకుడికి జ్యోతిష్య బ్రహ్మ పురస్కారం



కృష్ణా: మండలంలోని కున్సీ గ్రామ వేణుగోపాలస్వామి ఆలయ అర్చకుడు శ్రీకాంతచారికి బుధవారం ఎస్‌ఎస్ లైవ్ ఆస్ట్రో అండ్ అమెరికన్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ వారు బుధవారం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో జ్యోతిష్య బ్రహ్మ పురస్కారాన్ని అందించి సన్మానించారు. వారు మాట్లాడుతూ గీతా జయంతి సందర్భంగా జ్యోతిష్య శాస్త్రంలో ప్రావీణ్యం కలిగిన వారికి ఈ పురష్కారం అందిస్తున్నట్లు తెలిపారు. ఇకమీదట ఈ ప్రాంతంలో కూడా జ్యోతిష్యం, దాని ఆవశ్యకత, ఉపయోగాలను ప్రజలకు వివరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కున్సీ గ్రామస్తులు శ్రీకాంతచారికి శుభాకాంక్షలు తెలిపారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి సన్మానం

మాగనూర్: మండలంలోని బైరంపల్లి గ్రామ పాఠశాల నుంచి కృష్ణా మండలానికి బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం శ్రీనివాస్‌ను మాజీ సర్పంచ్ మంజుల ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగి జీవితంలో బదిలీలు తప్పనిసరి అని అన్నారు. అదేవిధంగా పాఠశాలకు ప్రమోషన్‌పై వచ్చిన హెచ్‌ఎం వినోద్‌కుమార్‌ను సన్మానించారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మేఘన, నర్సప్ప, కృష్ణవేణి, రాఘవేంద్ర, బస్వరాజు, హంపన్న, రఘుగౌడ్, మారెప్ప, భీమేష్ పాల్గొన్నారు.



కనుల పండువగా శోభాయాత్ర

ఊట్కూరు: ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని గోశాల హనుమాన్ మందీర్‌లో విగ్రహాల ప్రతిష్ఠాపనలో భాగంగా శోభయాత్రలో పాల్గొన్నారు. గణపతి, శివలింగం, నవగ్రహాలు, భూమాత తదితర విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ పురాతనమైన గోశాల ఆంజనేయస్వామి ఆలయాన్ని పున:నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఆలయాల్లో నిత్యం దూపదీప నైవేద్యాలు చేపట్టడంతో ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు. స్థానిక భవాని మందీర్ నుంచి మేళతాళాలతో భజనలతో శోభయాత్ర కనుల పండువగా కొనసాగింది. పురోహితులు సర్వోత్తమాచారి ఆధ్వర్యంలో వేదమంత్రాలతో హోమం, ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, మణెమ్మ, ఎల్కోటి నారాయణరెడ్డి, జనార్దన్‌రెడ్డి, గురుస్వామి, సూర్యానారాయణగుప్తా పాల్గొన్నారు.



శోభా యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తదితరులు

ఆలయ పునరుద్ధరణకు భూమిపూజ

దామరగిద్ద: మండలంలోని మల్‌రెడ్డిపల్లిలో ఈదమ్మతల్లి ఆలయ పునరుద్ధరణ, శిఖర నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ మేరకు.. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రెడి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎస్‌డీపీ నిధుల ద్వారా ఆలయ శిఖర నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. నిధులు కేటాయించిన ఎమ్మెల్యే పర్ణికారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ చంద్రం, పెరుమళ్ల, రవి, సాయిలు, శివకుమార్, గోపాల్, రామకృష్ణ పాల్గొన్నారు.



మల్‌రెడ్డిపల్లిలో భూమి పూజచేస్తున్న నాయకులు

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు



పేటలో వాహనదారులకు జరిమానా విధిస్తున్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు



నర్వలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ కురుమయ్య

నారాయణపేట: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్థానిక ఎస్‌ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్, యాద్గిరి రోడ్డు సమీపంలో నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, పెండింగ్ చలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ తదితర వాటిపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 04, ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు 35 కేసులు చేసి రూ. 8,500 జరిమానా విధించినట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్‌ఐ మాట్లాడుతూ... మైనర్లు వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు.

హెల్మెట్ తప్పనిసరిగ్గా ధరించాలి..

నర్వ: మద్యం తాగి వాహనాలను నడపొద్దని ఎస్‌ఐ కురుమయ్య అన్నారు. బుధవారం మండలంలోని వాహనాలను తనిఖీ చేశారు. ఈ మేరకు.. వారికి పలు సూచనలు అందజేశారు. ఎలాంటి పత్రాలు లేకుండా వాహనాలను నడపొద్దన్నారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను ట్యాంపరింగ్ చేసిన సగం నంబర్ ప్లేట్ కలిగి ఉన్న వాహనాదారులపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్ తప్పనిసరిగ్గ ధరించాలన్నారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి గ్రామ కమిటీలు

నర్వ: గ్రామ గ్రామాన బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు మండల కమిటీల ఇన్‌చార్జి కుర్వసత్యం అన్నారు. బుధవారం మండలంలోని జంగంరెడ్డిపల్లిలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు.. అధ్యక్షుడిగా బస్వరాజ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్య, కమిటీ సభ్యులుగా గంగాధర్, శ్రీనివాసులు, చందు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కుర్వ సత్యం, వావిళ్ల నరేందర్ రెడ్డి, బోయ కృష్ణయ్య పాల్గొన్నారు.



సభ్యులను సన్మానిస్తున్న ఇన్‌చార్జి సత్యం

బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుడిగా శంకర్

ధన్వాద: మండలంలోని కంసాన్‌పల్లిలో బుధవారం బీజేపీ బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు.. కంసాన్‌పల్లి బూత్ కమిటీ అధ్యక్షుడిగా భీమకొల శంకర్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య తెలిపారు. మల్లయ్య, శివరాజు, చంద్రశేఖర్, విజయ్‌కుమార్, నర్సింహులు, సిద్దిరాములు, మల్లేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రతిష్ఠామహోత్సవంలో పాల్గొనండి

ఆత్మకూర్: హరిహరపుత్ర అయ్యప్పస్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం, స్వామివారి విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవానికి భక్తులు వేలాదిగా హాజరుకావాలని నిర్వాహకులు డాక్టర్ శ్రీధర్‌గౌడ్, గాడి లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక అయ్యప్ప ఆలయంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్‌పర్సన్ రజనీసాయిచంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు ప్రముఖ వేదపండితుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన, ప్రత్యేక పూజలు జరగుతాయని, మధ్యాహ్నం అన్నదానం, రాత్రి అల్పాహారం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో గురుస్వాములు అనిల్, గోవర్ధన్, గాడి లక్ష్మణ్, ఎస్టీడీ శ్రీను, మెకానిక్ శ్రీను, జిన్నారం శ్రీను, కూరగాయల రఘు, దివాకర్, భరత్, తోటరవి, బాలు, రఘు, ఎల్లయ్య, వెంకట్రాములు, నాగరాజు, మాలధారులు ఉన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల హామీ నెరవేర్చాలి



పేటలో సమ్మె నోటీస్ అందిస్తున్న నాయకులు



దామరగిద్దలో ..

నారాయణపేట రూరల్: ఎన్నికల ముందు కాంగ్రెస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సమస్యల సాధనకు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిరవధిక సమ్మె చేస్తున్నట్లు బుధవారం ఎంఈఓ బాలాజీకి వినతిపత్రం అందించారు. ఆరిఫ్, నారాయణ, కరిష్మా, శ్రీనివాస్, లక్ష్మణ్, రఘువీర్, సునీత, రవి ప్రకాష్ పాల్గొన్నారు.

దామరగిద్ద: కాంట్రాక్ట్ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం నుంచి సమ్మెబాట పట్టనున్నట్లు మండలంలోనీ సర్వశిక్షణ అభియాన్‌లో పనిచేస్తున్న సీఆర్‌పీలు, పీఈటీలు తహసీల్దార్ జయరాములు, ఎంఈఓ కృష్ణారెడ్డికు సమ్మెనోటీసులు అందజేశారు. ఎంఆర్‌సీ, సీఆర్‌సీ, పీఈటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

పే స్కేలు అమలు చేయాలి..

మరికల్: పే స్కేలును అమలు చేయాలని కోరుతూ సీఆర్‌పీలు ఎంఈఓ మనోరంజని, తహసీల్దార్ జమిల్‌కు వారు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.. వెంటనే తమకు న్యాయం చేసేందుకు పే స్కేలును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కస్తుర్బాగాంధీ ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి, సీఆర్టీలు, నాన్ టీచింగ్‌స్టాఫ్, ఎంఆర్‌సీలు, ఏంఐఎస్ కో-ఆర్డినేటర్, సీఆర్‌పీలు, ఐఆర్‌పీలు పాల్గొన్నారు.



మరికల్‌లో ఎంఈఓకు వినతి పత్రానిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

మాగనూర్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించి ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు సమ్మెనోటీసు అందజేశారు.